బుచ్చిరెడ్డి అట్లా ఎంత సేపు కూర్చున్నాడో తెలియదు.

తొలికోడి కూసింది—వీధిలో సందడి మొదలయ్యింది.

బుచ్చిరెడ్డి బయటకు వచ్చాడు. చింతచెట్లల్లో గాలిగమ్మత్తుగా రొదచేస్తోంది. తూరుపుదిక్కు చాపెలుపు చుక్కలు కన్పించాయి.

వీధిలో జనుప కాగడాలు మంటవేసి ఉసిల్లు పడుతున్నారు. మూలమలుపు దగ్గరి వీధిలైటు ముందు స్త్రీలు పురుషులు ఆగమాగంగా కుండలు గంజులు పట్టుకొని చీపుర్లతో ఉసిల్లు ఊడ్చిఎత్తు కుంటున్నారు....ఉప్పరి వాడకు, గొల్లవాడకు మంటల కొసలుకన్పిస్తున్నాయి.

బుచ్చిరెడ్డి గుంటుక భుజంమీదికెత్తుకున్నాడు. ఆ బరువుకు తూలి నిలదొక్కు-కున్నాడు.

పక్లాయన కైలాసం గోచీ ఊచిపోగా లైటు వెలుతురులో ఉసిల్ల కోసం ఆడికీడికి ఉరుకుతున్నాడు. మధ్యమధ్య "హన్నా నీయక్క - పెద్దబాడిషెతోని నరుకుదునా?" అంటున్నాడు.

అతని భార్య పొట్టి వరమ్మ తిడుతోంది. బరిబాత ఆడపిల్లొకతి ఏడుస్తోంది.

చింతకింద ధాతికాడ గుంటుక దింపాడు.

"ఇగనావశంగాదు" నని భార్యకు గిలేటి సర్వయిచ్చి ధాతికాడికొచ్చి బుచ్చిరెడ్డిని చూసి బోలెడంత ఆశ్చర్యపడి "ఇగ ఇదేమ్యేదు అయ్యింది పో-గుంటుకలకు బోయినోళ్ళు గుద్దు కుంటత్తరు." అన్నాడు నవ్వుతూ.

"ఆదెరా పిలడా?" బుచ్చిరెడ్డి నవ్వుతూ.

"అవ్వనీ బాంచెన్ మూడేండ్లాయె నీ ముఖంల నవ్వుసూడక" ముఖం మీద ముసురుతున్న ఉసిల్లను కొట్టుకుంట.

వీధిలైటు వెలుతురులో బుచ్చిరెడ్డి మొఖం పరిశీలనగా చూసి "నీకెందుకు గీతిప్పల—బొచ్చెలసొంటి నలుగురు కొడుకులు. ఏడున్న పూట గడుత్తది. గీపాతులాట నీ కెందుకయ్యా!" కైలాసం ఇంవాకటి నవ్వు మరిచిపోయి.

"ఊకెనే ఉంటె దోత్తలేదోయి. నిన్న మొన్నటిదాకా మా లచ్చి రెడ్డి అత్తడోంట జూసిన. వాడింక రాకపాయె. మారెగి ఏద్దు ముడ్డి పొడుసుక బతికినోడు ఏడ బతకలేదు. పునాస అలికినంక జూత్త." అన్నాడు.

